సంపుటి :02 సంచిక :166 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 22, ఆగస్టు 2025



## ఎల్లవేళలా అండగా ఉంటాం

మంత్రి కొండా సురేఖ

ప్రజల నుంచి వినతుల స్వీకరణ

04

## డెంగ్యూ జ్వరంతో బాలిక మృతి

జూనియర్ డాక్టర్లే వైద్యం అందిస్తున్న వైనం

05



## గడ్కరీని కలిసిన ఎంపీ కావ్య

### సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని వినతి

కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి– వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్– భూపాలపట్నం రోడ్) లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు.

-అక్షరదర్బార్, హనుమకొండ

04

# గర్భవిచ్ఛిత్తి.. హాతవిధీ!

వివాహ బంధంలో ఒక్కటైన జంటకు ఆర్థిక ఇబ్బందులో.. లేదంటే ఆడపిల్ల పుడుతుందనే వివక్ష తోటి అక్రమంగా నిర్ధారణ పరీక్షలు చేయించుకునో.. లేదంటే ఆలస్యంగా పిల్లలను కందాంలే అనుకునో తెలియదు గానీ.. తెలంగాణలో గర్భవిచ్ఛిత్తి (అబార్షన్లు) సంఖ్య గడిచిన ఐదేండ్లలో 917 శాతం పెరిగాయి. అబార్షన్ల పెరుగుదల తెలంగాణలో ఏ ఒక్క జిల్లాకో పరిమితం కాలేదు. జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఏటా సగటున గర్భిణుల అబార్షన్ల శాతం ఆందోళన కలిగించేంత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ప్రతి 100 మంది గర్భిణుల్లో దాదాపు 18 మందికి గర్భ విచ్ఛిత్తి అవుతున్నట్లు సమాచారం. ఇంత మందికి గర్భ విచ్ఛిత్తి జరుగుతుందంటే, వాటి వెనుక ఎంత నిస్సహాయత, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, ఎన్ని ఆరోగ్యసమస్యలు.. ఉన్నాయో ఊహించడం కష్టం. అలాగే వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ జిల్లాల్లో ఆబార్షన్ల శాతం 16శాతంగా నమోదైనట్లు తెలుస్తున్నది. రాష్ట్రం మొత్తంగా చూస్తే 2020– 21లో 1,578 అబార్షన్లు జరగ్గా.. 2024–25 నాటికి ఆ సంఖ్య 16,059కి పెరగడం ఆందోళన కలిగించే విషయం. ఈ విషయాన్ని సాక్షాత్తు రాజ్యసభలో కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ వెల్లడించడం గమనార్హం. కేంద్ర వైద్యారోగ్యశాఖ చేపట్టిన సర్వేలో ఈ విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పెరిగిన అబార్షన్లు 917 శాతం

2020– 21లో అబార్షన్లు 1,578

2024–25 నాటికి ఆ సంఖ్య 16,059

- భూపాలపల్లి జిల్లాలో పరిస్థితి ఆందోళనకరం
- 100 మంది గర్భిణుల్లో 18 మందికి అబార్షన్?
- వరంగల్, మానుకోట, హనుమకొండ జిల్లాల్లో 16శాతం..

02



## ప్రజల అభిమానాన్ని పొందాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

04

## ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

- గిఫ్ట్ డీడ్ కు రూ.5 వేలు డిమాండ్
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

04



## కాళేశ్వరం నివేదికపై ముందు అసెంబ్లీలో చర్చ

- ప్రభుత్వ నిర్ణయాన్ని తెలిపిన అడ్వొకేట్ జనరల్
- మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు
- వెబ్ సైట్ నుంచి నివేదిక తొలగించాలని ఆదేశం

04



# నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

అక్షరదర్బార్, నర్సంపేట: దుగ్గొండి మండలం రేకంపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర సివిల్ సప్లై మాజీ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరినవా




రిలో ఇజ్జగిరి రాజయ్య, ఇజ్జగిరి కుమారస్వామి, ఇజ్జగిరి రంజిత్, గాదం సాంబయ్య, పొన్నం రాజు, పొన్నం రాంబాబు, కానుగుల కుమారస్వామి, కానుగుల బాబు, బొమ్మరబోయిన సాంబయ్య, ఇమ్మడి మల్లయ్య, ఈసంపల్లి విల్సన్, కొలుగూరి ఆగస్టిన్, భాషబోయిన రాజు, కొలమూరి బాబు, తోకల రాజిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో ఆశించినంత అభివృద్ధి జరగలేదన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వరరావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, క్లస్టర్ ఇంచార్జ మెరుగు రాంబాబు, శంకేసి కమలాకర్, భూర హేమచంద్ గౌడ్, బొమ్మగాని వెంకన్న, పింగిలి మోహన్ రెడ్డి, సొల్లేటి కొమరారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నీరటి మురళి, మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగంధర్, ఎంపీటీసీ రంపీస సోనిరతన్, తౌటి రవి, శానబోయిన నరసింహస్వామి, ఉపసర్పంచ్ బోరాల లింగన్న, శివాజీ నగర్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రాజకుమార్ పాల్గొన్నారు.



# గర్భవిచ్ఛిత్తి.. హాతవిధీ !

## గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పెరిగిన అబార్షన్లు 917శాతం



- 2020– 21లో అబార్షన్లు 1,578
- 2024–25 నాటికి ఆ సంఖ్య 16,059
- భూపాలపల్లి జిల్లాలో పరిస్థితి ఆందోళనకరం
- 100 మంది గర్భిణుల్లో 18 మందికి అబార్షన్?
- వరంగల్, మానుకోట, హనుమకొండ జిల్లాల్లో 16శాతం..

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

వివాహ బంధంలో ఒక్కటైన జంటకు ఆర్థిక ఇబ్బందులో.. లేదంటే ఆడపిల్ల పుడుతుందనే వివక్ష తోటి అక్రమంగా నిర్ధారణ పరీక్షలు చేయించుకునో.. లేదంటే ఆలస్యంగా పిల్లలను కందాంలే అనుకునో తెలియదు గానీ.. తెలంగాణలో గర్భవిచ్ఛిత్తి (అబార్షన్లు) సంఖ్య గడిచిన ఐదేండ్లలో 917 శాతం పెరిగాయి. అబార్షన్ల పెరుగుదల తెలంగాణలో ఏ ఒక్క జిల్లాకో పరిమితం కాలేదు. జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఏటా సగటున గర్భిణుల అబార్షన్ల శాతం ఆందోళన కలిగించేంత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ప్రతి 100 మంది గర్భిణుల్లో దాదాపు 18 మందికి గర్భ విచ్ఛిత్తి అవుతున్నట్లు సమాచారం. ఇంత మందికి గర్భ విచ్ఛిత్తి జరుగుతుందంటే, వాటి వెనుక ఎంత నిస్సహాయత, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, ఎన్ని ఆరోగ్యసమస్యలు.. ఉన్నాయో ఊహించడం కష్టం. అలాగే వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ జిల్లాల్లో ఆబార్షన్ల శాతం 16శాతంగా నమోదైనట్లు తెలుస్తున్నది. రాష్ట్రం మొత్తంగా చూస్తే 2020– 21లో 1,578 అబార్షన్లు జరగ్గా.. 2024–25 నాటికి ఆ సంఖ్య 16,059కి పెరగడం ఆందోళన కలిగించే విషయం. ఈ విషయాన్ని సాక్షాత్తు రాజ్యసభలో కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ వెల్లడించడం గమనార్హం. కేంద్ర వైద్యారోగ్యశాఖ చేపట్టిన సర్వేలో ఈ విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి.



### - ఇతర ప్రాంతాల్లో కారణాలివీ..

మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, జన్యుపరమైన లోపాలు, పెరుగుతున్న ఖర్చులు కారణం. ప్రైవేటు ఉద్యోగులు, వ్యవసాయ కూలీలు ఎక్కువ గర్భవిచ్ఛిత్తి వైపు ఉసిగొల్పుతున్నట్లు ఓ నివేదిక చెబుతోంది. అవాంఛిత గర్భధారణలు కూడా అబార్షన్‌కు ఓ కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గర్భస్థ శిశువు ఆడపిల్ల అయితే అబార్షన్ చేయించుకునే పరిస్థితి ఇప్పటికీ ఉండటం. ప్రస్తుత పరిస్థితుల్లో 30 ఏళ్ల వరకు యువతీ యువకులకు పెళ్లిళ్లు కావడం లేదు. గర్భం దాల్చే యువతుల వయస్సు 30 దాటినప్పుడు ఎవరి ప్రమేయం లేకుండా గర్భవిచ్ఛిత్తి జరిగే అవకాశాలు కూడా అధికంగా ఉంటున్నాయి. అదీగాక గర్భస్థ శిశువు ఏమాత్రం అనారోగ్యంతో ఉన్నా గర్భిణులు అబార్షన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత ఉద్యోగ భద్రత, జీవన విధానం మార్పుల కారణంగా దంపతులు ఒకరు లేదా ఇద్దరు పిల్లలను మాత్రమే కోరుకుంటుండటం, ఆ తర్వాత గర్భం వస్తే అబార్షన్లు పెరగడానికి కారణమని వైద్య నిపుణులు చెప్తున్నారు. కుటుంబ ప్రణాళిక, మహిళల ఆరోగ్య రక్షణ, సామాజిక అవగాహన వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టకపోతే భవిష్యత్తులో ఈ సమస్య మరింత తీవ్రతరమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### - ఏ చిన్న వైకల్యాన్నైనా గుర్తించేలా...

గర్భస్థ శిశువు ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు టిఫ్ఫా (టార్గెట్ ఇమేజింగ్ ఫర్ ఫ్యూటల్ అనౌమాలిస్) స్కాన్ అనే సరికొత్త సాంకేతిక పరికరం ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. ఈ యంత్రం ద్వారా శిశువు కడుపులో పడిన నాలుగు నెలల నుంచి ఆరు నెలల్లోపు శిశువుకు సంబంధించిన పూర్తి ఆరోగ్య స్థితిని తెలుసుకోవచ్చు. శిశువు మెదడు, గుండె, వెన్నుముక, పక్కటెముకలు, అంతర్గత అవయవాల గురించి ఈ యంత్రం సమగ్ర వివరాలిస్తుంది. ఈ సౌకర్యంతో గర్భస్థ శిశువు ఏమాత్రం అనారోగ్యంగా ఉందని తెలుసుకున్నా దంపతులు అబార్షన్ వైపు మొగ్గు చూపుతున్నట్లు ఓ గైనకాలజిస్టు తెలిపారు.

### - 2017 నుంచి రికార్డులు తప్పనిసరి

గతంలో అబార్షన్ కేసులు రికార్డుల్లో ఉండేవి కావు. ఇప్పుడు హెచ్ఎంఐఎస్ (హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) ద్వారా గర్భస్రావం సమాచారం సక్రమంగా నమోదవుతోంది. 2017 లో అమల్లోకి వచ్చిన కొత్త గర్భస్రావ చట్టం కారణంగా మరింత స్పష్టమైన గణాంకాలు వెల్లడవుతున్నాయి. దీంతో కరీంనగర్, ఖమ్మం వంటి అధిక గర్భస్రావాలు జరిగే జిల్లా కేంద్రాల్లో ఇప్పుడు లెక్కలు బహిర్గతమవుతున్నాయని ఓ అధికారి తెలిపారు. దేశంలో గర్భస్రావ సేవల కోసం ప్రత్యేకంగా 12,434 ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో రాష్ట్రంలో 608 కేంద్రాల్లో గర్భస్రావ సేవలున్నాయి. రోజుకు ప్రతి సెంటర్‌కు సగటున 26 కేసులు వస్తున్నట్లు అధికారులు చెపుతున్నారు. ప్రస్తుతం ఆయా సెంటర్లలో వైద్యులు, సిబ్బంది గర్భిణులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు.

### - గ్రామీణ ప్రాంతాల్లో కారణాలు..

**వ్యవసాయ కూలీలకు స్థిరమైన ఆదాయం ఉండదు. గర్భం దాల్చడం, బిడ్డను పోషించడం, చదువు చెప్పించడం వారికి ఆర్థికంగా భారంగా అనిపిస్తుంది. ఈ భారం తట్టుకోలేక చాలామంది అబార్షన్ చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారని వైద్యులు వెల్లడిస్తున్నారు. రూరల్ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు చాలా కష్టంతో కూడుకున్నవి. గర్భంతో ఉన్నప్పుడు మహిళలు అలాంటి కఠినమైన పనులు చేయాల్సి రావడం, సరైన పోషకాహారం లేకపోవడం కూడా గర్భవిచ్ఛిత్తికి కారణలవుతాయి. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ పద్ధతులు, సురక్షిత గర్భనిరోధక సాధనాల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల అవాంఛిత గర్భాలు దాల్చే అవకాశం ఉంది. ఆయా ప్రాంతాల్లో వైద్య సేవలు తక్కువగా ఉండటం, గర్భంతో ఉన్నప్పుడు సరైన వైద్య సలహాలు, ఆరోగ్య పరీక్షలు అందుబాటులో లేకపోవడం గర్భవిచ్ఛిత్తికి దారి తీస్తాయి.**

# వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

**–రేపాల నరసింహారావు**

అక్షరదర్బార్, పరకాల: తల్లిదండ్రులు, వృద్ధులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన శిక్షలు తప్పవని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పరకాల అధ్యక్షులు రేపాల నరసింహారావు పేర్కొన్నారు. 2007లో అమలులోకి వచ్చిన తల్లిదండ్రులు – వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై ఆయన అవగాహన కల్పించారు. వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఫిర్యాదులను స్టేషన్ హౌస్ ఆఫీసర్ సమక్షంలో పరిశీలించి న్యాయం చేస్తారన్నారు. ఈ సమావేశంలో వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బూసి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్, ట్రెజరర్ పోరండ్ల కైలాసం, ప్రచార కార్యదర్శి సుంకర రామన్న, సహాయ కార్యదర్శులు ముదురుకోళ్ల సంపత్, బాణాల మొగిలయ్య, చందుపట్ల చిన్న జంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు రేగురి రాఘవరెడ్డి, రాజయ్య, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ నివాళి

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల లక్ష్మీకాంత ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి గ్రామ మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, గుర్రం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.







## పల్లెల సమగ్రాభివృద్ధికి

# ప్రభుత్వం కృషి చేస్తుంది

**–ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షరదర్బార్, శాయంపేట: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పనుల జాతరలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం శాయంపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా యంజేపీ (బాలురు) పాఠశాలలో నరేగా నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పత్తిపాక గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి జగన్ తాను తయారు చేసిన హ్యాండ్‌క్రాఫ్ట్‌ను ఎమ్మెల్యేకు అందజేయడం విశేషం. తరువాత గ్రామపంచాయతీ ఆవరణలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో రూ.3 లక్షల వ్యయంతో నిర్మించబోయే కమ్యూనిటీ టాయిలెట్స్ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత దశాబ్ద కాలం బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు నిర్లక్ష్యం పాలయ్యాయని, నిధులు కేటాయించకుండా వివక్ష చూపారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్రాభివృద్ధి సాధిస్తోందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న), మాజీ జెడ్పీటీసీ చల్ల చక్రపాణి, మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు చిందం రవి, మారపల్లి కట్టయ్య, హైదర్, చిట్టిరెడ్డి జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గజ్జి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి కృషి

అక్షరదర్బార్, చిట్యాల: చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీష్మనగర్‌లో నూతనంగా మంజూరైన అంగన్వాడీ భవనానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. దాదాపు 20 సంవత్సరాలుగా ఇరుకైన గదిలో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రానికి కొత్త భవనం మంజూరవడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , డిబిడబ్ల్యూఓ మల్లేశ్వరి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద, సరోజ, అంగన్వాడి టీచర్లు సుజాత, ఉమాదేవి, సుభద్ర, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.



# కుమ్మర సంఘం మండల అధ్యక్షుడిగా ఓదెలు

అక్షరదర్బార్, మల్హర్: మండల కేంద్రంలో జరిగిన కుమ్మర సంఘం సమావేశంలో కొత్త మండల కమిటీని ఇన్‌ఛార్జ్ కోడూరు లింగయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి రమేష్, ఉపాధ్యక్షులుగా చెన్నూరి దేవదానం, యాషాడపు సతీష్, కోశాధికారిగా చెన్నూరి సంతోష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఓదెలు మాట్లాడుతూ కుమ్మరుల ఐక్యతకు కృషి చేస్తానని, సంఘం బలోపేతం కోసం జిల్లా భాద్యుల సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా భాద్యులు ఇటుకాల రమేష్, కాసర్ల మల్లయ్య పాల్గొన్నారు.




# పంటలను పరిశీలించిన ఏడీఏ దామోదర్ రెడ్డి

అక్షరదర్బార్, నర్సంపేట/దుగ్గొండి: దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామంలో పసుపు, మొక్కజొన్న, బంతి పంటలను నర్సంపేట వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు దామోదర్ రెడ్డి పరిశీలించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి మాధవి కూడా పాల్గొన్నారు. రైతులు నల్ల వెంకట్ రెడ్డి, చెన్నూరు అచ్చిరెడ్డి, యార ప్రతాప్ రెడ్డి పంట క్షేత్రాలను సందర్శించిన ఏడీఏ, పంటల్లో మందులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు మాత్రమే పిచికారీ చేయాలని, మోతాదును మించకూడదని రైతులకు సూచించారు. అలాగే పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వి. విజయ్ నాయక్ పాల్గొన్నారు.

# దండు రమేష్ కు ఆత్మీయ సన్మానం

అక్షర దర్బార్, మల్హర్ : ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా తాడిచెర్ల గ్రామానికి చెందిన దండు రమేష్ నియామకమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన మొదటిసారిగా మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఉపాధిహామీ ఏపీఓ గిరి హరీష్, కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది శాలువాతో ఆత్మీయు సన్మానం నిర్వహించి, అంబేడ్కర్ చిత్ర పటాన్ని బహూకరించారు.



# అంబేద్కర్ భవనాన్ని అప్పగించాలి

**ఎమ్మెల్యేకు అంబేద్కర్ యూత్ సభ్యుల వినతి**

అక్షరదర్బార్, చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలో మూడు సంవత్సరాల క్రితం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించి ప్రారంభించిన అంబేద్కర్ భవనాన్ని ఇప్పటికీ అంబేద్కర్ సంఘానికి అప్పగించలేదని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతిపత్రం సమర్పించారు.
భవనం నిరుపయోగంగా మారి ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయిందని యుగేందర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈఓ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి భవనాన్ని అంబేద్కర్ సంఘానికి అప్పగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శనిగరపు మొగిలి, గడ్డం సదానందం, పాముకుంట్ల చందర్, గుర్రం రాజమౌళి, గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి గడ్కరీని కలిసిన ఎంపీ కడియం కావ్య

**- సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని వినతి**

అక్షరదర్బార్, హనుమకొండ: కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి– వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్– భూపాలపట్నం రోడ్) లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. నేషనల్ హైవేను నాలుగు లేన్లుగా విస్తరించినప్పటికీ, కొన్ని గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అనుసంధానం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్నపెండ్యాల్, కరుణాపురం గ్రామాల వద్ద రోడ్లు ఉన్నా, జనగామ నుంచి ఈ గ్రామాల మధ్యలో లింకులు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. దీంతో గ్రామాల వాహనాలు నేరుగా ప్రధాన హైవేపైకి రావడం వల్ల రద్దీ పెరుగుతోందని, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఎంపీ డా కడియం కావ్య తెలిపారు. నాలుగు లేన్ల సమయంలోనే అవసరమైన భూమి సేకరించారని, ఇప్పుడు కేవలం నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందని త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎంపీ డా కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని పరిశీలిస్తానని, అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపీ డా కావ్య తెలిపారు.





# వైద్యారోగ్యశాఖలో 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ల భర్తీ

**- నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర సర్కార్**

అక్షరదర్బార్, హైదరాబాద్: వైద్య విద్య పూర్తి చేసిన నిరుద్యోగులకు శుభవార్త. తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఏకంగా 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి శుక్రవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులైన అభ్యర్థులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రుల్లో 1616, ఆర్టీసీ ఆస్పత్రుల్లో 7 పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు సెప్టెంబర్ 8 నుంచి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనున్నారు. తాజా నోటిఫికేషన్ తో వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రుల్లో స్పెషలిస్టు డాక్టర్ల సంఖ్య పెరగనుంది. తద్వారా జిల్లా, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ వైద్యసేవలు మెరుగు పడనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ కానున్నాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశాఖలో ఇప్పటికే దాదాపు 8 వేల పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరో 7వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. వేరేగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# ఎల్లవేళలా అండగా ఉంటాం

- మంత్రి కొండా సురేఖ
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజల నుంచి విజ్ఞప్తులు, వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజా పాలనకు నిదర్శనం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా పైరవీలు చేయకుండా నిర్భయంతరంగా తనను సంప్రదించవచ్చని, వరంగల్ క్యాంప్ కార్యాలయంలో కానీ హనుమకొండ రాంనగర్ లో తాను అందుబాటులో లేకున్నా తన సిబ్బంది ఎల్లవేళలా ఉంటారని సురేఖ తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని, పార్టీ కార్యకర్తలను, నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటారని మంత్రి కొండా సురేఖ తెలియజేశారు.

# ప్రజల అభిమానాన్ని పొందాలి

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

అక్షరదర్బార్, హనుమకొండ; పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. హెడ్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలు అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్ బీ ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం నివేదికపై ముందు అసెంబ్లీలో చర్చ

- ప్రభుత్వ నిర్ణయాన్ని తెలిపిన అడ్వొకేట్ జనరల్
- మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదు
- వెబ్ సైట్ నుంచి నివేదిక తొలగించాలని హైకోర్టు ఆదేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారం ఐదు వారాలకు వాయిదా వేసింది. గురువారం న్యాయస్థానం.. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా.. అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత చర్యలు తీసుకుంటారా.. లేదంటే చర్యలు తీసుకుంటారా.. అని ప్రశ్నించింది. ఈప్రశ్నలకు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి తాను ప్రభుత్వాన్ని అడిగి చెప్తానని, అందుకు ఒకరోజు గడువు ఇవ్వాలని అడిగిన సంగతి, న్యాయస్థానం మంజూరు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం విచారణ ప్రారంభమైన తర్వాత అడ్వొకేట్ జనరల్ తన వాదనలు వినిపిస్తూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు తెలియజేశారు. నివేదికపై అసెంబ్లీలో చర్చించిన తర్వాతే దానిపై ముందుకు వెళ్తామని ఆయన కోర్టుకు వివరించారు. ఈ నేపథ్యంలో, ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ నివేదికను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. వెంటనే నివేదికను వెబ్‌సైట్ నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. నివేదికపై తమ కౌంటర్‌ను దాఖలు చేయడానికి ప్రభుత్వానికి, కమిషన్‌కు మూడు వారాలు గడువు ఇచ్చింది. ప్రతివాదుల కౌంటర్‌పై జవాబివ్వడానికి పిటిషనర్లు కేసీఆర్, హరీశ్‌రావుకు వారం గడువు ఇచ్చింది.

# పరకాలలో పనుల జాతర

- గత ప్రభుత్వంలా శంకుస్థాపనలు కాదు
- పనులు పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే రేవూరి

అక్షరదర్బార్, పరకాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర–2025లో భాగంగా పరకాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, "గత ప్రభుత్వంలాగా కేవలం శంకుస్థాపనలు చేసి మోసం చేయడం కాదు, చేపట్టిన పనులు తప్పకుండా పూర్తి చేస్తాం" అన్నారు. ముందుగా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో పిహెచ్‌సి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, సైన్స్ ల్యాబ్‌కు భూమిపూజ చేశారు. అలాగే అంగన్‌వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. రాయపర్తి, నాగారం, పోచారం గ్రామాల్లో అంగన్‌వాడి భవనాలు, అలియాబాద్‌లో గ్రామపంచాయతీ భవనానికి కూడా శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

- గిఫ్ట్ డీడ్ కు రూ.5 వేలు డిమాండ్
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ

అక్షరదర్బార్, ఆదిలాబాద్: లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ సబ్ రిజిస్ట్రార్ –2 ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బేల మండలం సిర్సన్న గ్రామానికి చెందిన గౌసియా బేగం తన పేరిట ఉన్న ఇంటిని తన భర్త మన్సూర్ ఖాన్ పఠాన్ పేరిట గిఫ్ట్ డీడ్ చేయించింది. గిఫ్ట్ డీడ్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్–2 శ్రీనివాస్ రెడ్డి రూ.5వేలు లంచం డిమాండ్ చేశాడు. గౌసియా బేగం ఏసీబీని ఆశ్రయించగా, పక్కా ప్లాన్‌తో బాధితురాలు శుక్రవారం సబ్‌రిజిస్ట్రార్‌కు లంచం ఇస్తుండగా, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నది. నిందితుడిని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ తెలిపింది.

# సాగుకు అనుసంధానంగా ఉపాధి పనులు

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



అక్షరదర్బార్, నర్సంపేట: గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయనున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పనుల జాతర–2025" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నెక్కొండ మండలం అప్పలరావుపేట, చెన్నారావుపేట మండలం అమీనాబాద్, పాపయ్యపేట, దుగ్గొండి మండలం చాపలబండ, నల్లబెల్లి మండలం కొండాయిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం లబ్ధిదారుల పశువుపాకల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2005లో యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడంతో దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రైతులు ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, పండ్ల తోటల సాగుతో పాటు గొర్రెలు, పశువుల షెడ్ల నిర్మాణానికి లభించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏపీడీ రేణుక, డివిజన్ అధికారులు, మండలాధికారులు,

# దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన
# బీజేపీ నాయకులు

అక్షర దర్బార్ సంగెం: మండలంలోని బిక్యోజి నాయక్ తండా నుండి బాలు నాయక్ తండా వరకు వెళ్లే రోడ్డు మొన్నటి అకాల వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతింది. ఈ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి గ్రామ ప్రజల సమస్యలు విన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తమ పొలాల వద్దకు వెళ్లాలన్నా, తండాల మధ్య రాకపోకలు జరుపుకోవాలన్నా రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కాలంలో అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్ , అప్పటి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఈ రోడ్డుకు హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకం మాత్రమే వేసారని, కానీ పనులు ఎక్కడా ముందుకు సాగలేదని విమర్శించారు. తండ ప్రజల ఓట్లు మాత్రమే వాడుకోవడం తప్ప, అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చూపారని ప్రశ్నించారు.వెంటనే స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయాలని విజయ్ చందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామరప్పుల చంద్రమౌళి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సపావాట్ మహేందర్ నాయక్,మొలుగూరి శ్రీనివాస్,గోనె ముకుందం, పైడి,సుమన్, కాగితాల సాయికుమార్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కోటగుల్లలో గోమాతకు పూజలు

- శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్లు
- అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన సీపీ సాయి చైతన్య, కీర్తి దంపతులు
- భారీగా తరలివచ్చిన భక్తజనం

అక్షరదర్బార్, గణపురం: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలోశ్రావణమాసం చివరి శుక్రవారం కోటగుళ్ళ గోశాల గోమాతలకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతి శ్రావణమాస చివరి శుక్రవారం గణపేశ్వరునికి భవానీ మాతకు నిజామాబాద్ సీపీ పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. వారు అందజేసిన పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా నందీశ్వరునికి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం అమావాస్య పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు, మహిళలకు అమ్మవారి



గాజులను అందజేశారు. స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజామాబాద్ సీపీ పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఈవీ శ్రీనివాస్ కు సన్మానం



అక్షరదర్బార్, హనుమకొండ: బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు సుధాకర్, శశిధర్, వైష్ణవి, సరిత, నాగరాజు తదితరులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావును సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈవీ శ్రీనివాస్ రావు సమాజ సేవలో, పలు రంగాల్లో చేస్తున్న కృషి విశేషమని అభినందించారు. అనంతరం ఈవీ మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక, నైతిక విలువల పెంపొందనలోని సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరింతగా ప్రజలకు ఉపయోగపడేలా వారి సేవా కార్యక్రమాల్లో తాను వాలంటీర్‌గా భాగస్వామ్యం అవుతానని తెలిపారు.

# డెంగీతో బాలిక మృతి

అక్షరదర్బార్, వరంగల్: తొర్రూరు ప్రాంతానికి చెందిన సాత్విక అనే పదహారేళ్ల బాలిక డెంగీ జ్వరంతో ఎంజీఎంలో చేరగా, వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిందని కుటుంబీకులు, బంధువులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే.. వారం రోజుల క్రితం డెంగీ జ్వరం బారిన పడిన సాత్విక చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రిలో చేరారు. అప్పటి నుండి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు సమాచారం. పెద్దాసుపత్రిలో సీనియర్ డాక్టర్లు సొంత ఆసుపత్రుల వైద్య సేవలను అందిస్తూ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలున్నాయి. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు పక్కదారి పడుతున్నాయని పలువురు పేషెంట్లు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ఎమ్మారై స్కానింగ్, ఎక్స్ రే తదితర పరీక్షలను వారి సొంత ఆసుపత్రులకు పిలిపించుకొని అధిక డబ్బులను వసూలు చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఆర్ఎంఓ, సూపరింటెండెంట్ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# కిడ్నీ బాధితుడికి అండగా సంఘం

**- రూ.1.40 లక్షలు ఆర్థిక సాయం**



అక్షరదర్బార్, కాశిబుగ్గ: వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లోని వ్యాపారి ఎండీ సర్వర్ పెద్ద కుమారుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా హోల్ సేల్ అండ్ రిటైల్ కూరగాయల మార్కెట్ కమిటీ అండగా నిలిచింది. కమిటీలోని 25మంది వ్యాపారస్తులు కలసి ఆర్థిక సాయంగా సేకరించిన రూ.1.40 లక్షలు సర్వర్‌కు శుక్రవారం అధ్యక్షుడు బిట్ల కృష్ణ అధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ మురళి, పాపని భాస్కర్, కమిటీ బాధ్యులు సామల రాజు, అలీ, భాస్కర్, సూరయ్య, బలరాం, మంద రంజిత్, మహేష్, కోమటి రాజు, శ్రీను, క్రాంతి, రహీం, రాజేష్, గోపాల్, శివన్న, రమేష్, శ్రీను, శేఖర్, సూరి, శ్రీకాంత్, అనిల్, కార్తీక్, సురేష్‌లు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూములపై
# సమగ్ర విచారణ చేపట్టాలి

**గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి.**



అక్షర దర్బార్ – షెడ్యూల్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సమగ్ర విచారణ జరిపించాలని జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ములుగు జిల్లా సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన విపి గౌతమ్ ప్రభుత్వ భూములకు సరిహద్దుల్లో దిమ్మలను ఏర్పాటు చేస్తే,ఆ ప్రభుత్వ భూములు నేడు గిరిజనేతరులు భూకబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.1/70 చట్టాల విరుద్ధంగా రియల్ ఎస్టేట్ చేస్తున్న గిరిజనేతరుల వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, నాయకులు పూనెం మునీశ్వరరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# నేరస్తులు తప్పించుకోలేరు

**- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**




అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: నేరస్తులు తప్పు చేసి చట్టం ముందు తప్పించుకోలేరని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జునరావు, మహా ముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో నేరానికి పాల్పడిన మహాముత్తారం మండలానికి చెందిన ముగ్గురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడిందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. పోలీసు అధికారులు కేసుల నుంచి నిందితులు తప్పించుకోకుండా, సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.

# పరకాల మండల ప్రత్యేక అధికారిగా రాధాకృష్ణ



అక్షర దర్బార్, పరకాల: గతంలో మండల ప్రత్యేక అధికారిగా పని చేసిన డాక్టర్ కే విజయభాస్కర్ పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధికారిగా పదోన్నతిపై వెళ్లగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వై రాధాకృష్ణ జిల్లా పశు వైద్యాధికారి పరకాల మండల ప్రత్యేక అధికారిగా శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ పంచాయతీ రాజ్ ఏఈ యన్ శ్రీలత ఏపిఓ ఇందిర ,ఈసీ రజనీకాంత్, కార్యాలయ ఈజీయస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915